
మీకు "సూపర్ పోర్ట్" ఇంటర్ కనెక్షన్ ఉంటే ... పద్మా కమర్షియల్ కార్పొరేషన్ గవర్నర్ పేట, విజయవాడ-2 బ్రాంచీలు: గుంటూరు, నెల్లూరు, కర్నూలు, భీమవరం.

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 49 సంచిక 214

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 7-11-1962 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయా పైసలు

కవిరాజ్ ఎస్. ఎస్. సేథ్ కాం
సిద్ధమకరధ్వజ
అరికలుగాని అన్ని రకాల బలహీనతలు, మధుమేహం, ఆయాసములకు ఈ మందు వాడండి.
కవిరాజ్ ఎస్. ఎస్. సేథ్ & సంస్థ ప్రైవేట్ లిమిటెడ్,
18/1, 19 లోయర్ బేగ్‌పూర్ రోడ్, కలకత్తా - 1.

రాష్ట్రంలో ప్రజాకీక అమలైతీరుతుంది

ముఖ్యమంత్రిహామీ: ప్రాధాన్యాన్ని బట్టి కేటాయింపులు మారే అవకాశం

శీతాకాలం గడిచేవరకూ సరిహద్దులలో పెద్దపెట్టున ఏమీ జరక్కపోవచ్చునని వెల్లడి

ఎన్. సి. సి. (రైఫిల్స్)ని వృద్ధిచేయాలని నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 6:

చైనాజరిపిన పచ్చిదురాక్రమణవల్ల దేశంలో అసాధారణ పరిస్థితి ఏర్పడినప్పటికీ, తతిమ్మా రాష్ట్రాలలోమాదిరే, మనరాష్ట్రంలో కూడా పంచవర్షప్రణాళిక పథకాలు అమలవుతూనే ఉంటాయని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటించారు. అయితే, అవసరాన్నిబట్టి, ఆ పథకాల ప్రాధాన్యాన్నిబట్టి, నిధుల కేటాయింపులలో మార్పు జరగవచ్చని ఆయన సూచించారు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొనేందుకై ఇవాళ విమానంలో ముఖ్యమంత్రి హైదరాబాదుకు తరిగి వచ్చారు. గ్రీన్‌లాండ్స్‌లో పత్రికా విలేకరులకు కలుసుకోగా చైనా దురాక్రమణల ఏర్పడ్డ తీవ్ర పరిస్థితిని మించి జాతీయ అభివృద్ధిమండలి చర్చించినదీ, అయితే ప్రణాళిక పథకాలు [illegible] జరగాలనే నిశ్చయించిందనీ [illegible]

[illegible] మార్చిలోగా పెద్ద సంఘర్షణ రాకపోవచ్చు

"ప్రస్తుతి సూచనల ప్రకారం, ఈ శీతాకాలంలో పరిమాణాలలో పెద్దగా ఎక్కువ ఏమీ జరక్కపోవచ్చు. అయితే మార్చినంచీ ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. ఏమైనా ఈలోగా ప్రభుత్వము ప్రజలు సర్వసాధన సంపత్తిని సమీకరించుకొని అవసరం వచ్చినప్పుడు ఎల్లాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉండాలి" అని ఆయన అన్నారు.

చైనావారి దురాక్రమణ ఫలితంగా ప్రస్తుతము కొనవలసింది 'పశుమత్యిము క్రమశిక్షణ' అని ముఖ్యమంత్రి చెప్పారు.

"ఇది మనబలానికి నిదర్శనము గా వుంటాయి. అసాధ్యతి, అవిధేయత బలహీనతకు చిహ్నాలు. అందువలన ప్రజలకు, ముఖ్యముగా యువకులకు, విద్యార్థులకు క్రమశిక్షణతో మెలగవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను" అని చెప్పారు.

యన్. పి. సి; యన్. పి. సి. తుపాకీ దళములను ఎక్కువచేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో వెంటనే చర్యలు తీసుకోమన్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరము ఏర్పడినప్పుడు ఈ యన్. సి. సి. వారి చేత ఇక్కడ చూపూలు పనులు చేయిస్తూ వుంటారని చెప్పారు.

చైనా దురాక్రమణ పృష్ఠాల కమ్యూనిస్టుపార్టీ దృక్పథమునూర్చి అడిగా, వారు ఎల్లా వ్యవహరిస్తారో గమనించవలసివుందని" చెప్పారు.

"మనము ఎవరినీ అనుమానించకూడదు; విమర్శించకూడదు భిన్నముగా జరిగేవరకు అందరినీ జాతీయవాదులుగనే భావించాలి." అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. అయితే కేంద్రతుల కార్యక్రమాలలో కమ్యూనిస్టులను కలుపుకొనే అవకాశము వెంటనే లేదని ఆయన సూచించారు.

దేశములో ఏర్పడిన ఆవేశము, ఉత్సాహము అపూర్వముగా వుందని, శత్రుత్వము అంతా ఒకటిగా ప్రధానమంత్రి నెహ్రూకు అండగా నిలబడినందున పరిస్థితి సమముగా వుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ ఖర్చులలో పొదుపు ఎక్కువగా వుండగలదనీ ముఖ్యమంత్రి చెప్పారు.

"రక్షణ కార్యక్రమానికి ప్రజాభిప్రాయము [illegible] ముఖ్యమంత్రి [illegible] చెప్పారు. [illegible] విద్యాసంస్థలకు, [illegible] నిర్మాణము లాంటి భవన నిర్మాణ కార్యక్రమాలు తగ్గించడం కాయి. విద్యుచ్ఛక్తి మొదలైన ప్రాజెక్టులు నిరాటంకముగా అమలు జరుగుతాయి" అని ఆయన అన్నారు.

ప్రస్తుతము నిర్వహిస్తున్న వివరిత పరిస్థితిలో అత్యంత [illegible] పరిస్థితి [illegible] ఆంధ్రప్రదేశ్ [illegible] కృషిచేయగలదని శ్రీ సంజీవరెడ్డి హామీ ఇచ్చారు. ఆహారోత్పత్తిని అధికము చేయుటకు అవసరమైన ఎగుమతులను ఆంధ్రప్రదేశ్ తగ్గించడానికి భారత ప్రభుత్వమువారు అంగీకరించినట్టు కూడా ఆయన చెప్పడంచారు. ఎరువులఅవసరాన్ని అంచనా వేయడానికి ఒకసారి హైదరాబాద్ రావలసిందిగా కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిని ఆహ్వానించినట్టు చెప్పారు.

"రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలముందు మరొక ప్రధాన కర్తవ్యము వుంది. అది భారీ వీరులను నిలబెట్టడము. ఇంతి వరకు భారీలు నిలబడి వున్నందుకు సంతోషముగా వుంది. ఇకముందు కూడా ఇల్లాగే వుండగలదని ఆశిస్తున్నాను. దురదృష్ట వశాత్తు భారీలు పెరుగుతే ప్రభుత్వము కల్పించుకొని వారిని అగుపులో పెట్టవలసివస్తుంది" అని ముఖ్యమంత్రి చెప్పారు.

నిధి వసూళ్లకు పక్కా ఏర్పాట్లు

అనధికార సంస్థల సాధనసంపత్తిని సమీకరించేనిమిత్తము శ్రీమతి ఇందిరా గాంధీ అధ్యక్షతనున్న కేంద్ర పౌరసమితి ఏర్పడిందనీ, రక్షణనిధికి వసూళ్లు అధికారులు పొందిన సంస్థల వ్యక్తుల ద్వారా జరిగాలని భారతప్రభుత్వము పట్టుదలతోవుందనీ, వసూళ్లు అవాంఛనీయ వ్యక్తుల చేతులలో పడకూడదని వారి అభిప్రాయమనీ ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర సంఘంలో రాష్ట్ర ప్రతినిధులు కూడా వుండారని అన్నారు.

రక్షణనిధి వసూళ్ల విషయమై మామూలు వుండేందుకు కేంద్ర సంఘం నమూనా రాష్ట్రంలోకూడా ఒక సంఘం ఏర్పాటు చేయబడుతుందనీ, ఇద్దరూ [illegible] ఇరవై [illegible]

పేలంలో రు 15 పలికిన 2 గులాబీలు

అలెప్పీ నవంబర్ 5: జాతీయ రక్షణ నిధికోసం కేరళ పబ్లిక్ వర్క్స్ మంత్రి, శ్రీ పి. పి. పుమర్ కోయా నిన్నరాత్రి ఒక బహిరంగ సమావేశంలో పేలం వేసిన రెండు గులాబీ పుష్పాలకు రు 15 లు వచ్చాయి.

చైనా వ్యతిరేక దినోత్సవాన్ని పాటించటానికిగాను అలెప్పీ ముస్లిమ్‌ల సాంస్కృతిక సంస్థ లగవాధుల్ ముస్లిమీన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

జిల్లాలోను రక్షణ సంఘాలు ఏర్పాటు చేయబడతాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతము రాష్ట్రస్థాయిలో రక్షణ సంఘం మాత్రమే వుంది. ఇంతులో కమ్యూనిస్టులు లేరు.

జాతీయ రక్షణనిధికి ఆ విరాళాలు [illegible] నిమిత్తము ముఖ్యమంత్రి పంపిణీ [illegible] అధికారం ప్రసక్తియం ఏమీ లేకుండా ప్రజలే విచ్చికముగా ముందుకు వచ్చి రక్షణ కృషి తోడ్పడుతున్నందుకు ఆయన సంతోషము వ్యక్తం చేశారు.

దౌలత్ బేగ్ ఓల్డీ నుంచి వనసేనల ఉపసంహరణ

సీఫాలో వలాంగ్‌వద్ద పోరాటం

న్యూఢిల్లీ, నవంబరు 5: లడక్ ఉత్తరప్రాంతంలోని దౌలత్ బేగ్ ఓల్డీనుంచి సేనలు 'నిర్ణీతమైన ప్రకారం,' ప్రతిఘటనకు [illegible] లాయక్ అయిన స్థానానికి ఉపసంహరించుకొన్నట్లు రక్షణశాఖ ప్రతినిధి నేడు వెల్లడించారు.

[illegible] ఇంకా మన చేతుల్లోనే వున్నదనీ, సీఫాలో వలాంగ్ పరిసరాలలో మన సేనలకూ చైనా సేనలకూ మధ్య కొద్దిగా కాల్పులు జరిగినవనీ కూడా ఆయన తెల్పారు.

దౌలత్ బేగ్ ఓల్డీ కారకోరం కనుమవద్ద గల కీలక స్థానం, చైనావారు 1950 లో, తిబెట్టు ప్రకటించిన ప్రాంతానికి కూడా రెండు మైళ్ళ వెలుపల వున్నది. ఇది మనదే చెందినదేనని వారు అధికారికంగా అంగీకరించి వున్నారు. కూడా అక్కడినుంచి మన సేనల ఉపసంహరణ జరిగి కొద్ది రోజులు అయింది. పరిస్థితులు సంపట్టి దుర్భటం అయినందు వల్లనే ఇది అవసరమైందని తెలిసింది.

ఈ కీలక స్థానం వశం కావటంతో లడక్ ప్రాంతంనుంచి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి గల కారకోరం కనుమ పూర్తిగా చైనావారి అదుపులో వుంటుంది.

చైనావారు 1960 లో తమదని ప్రకటించిన లడక్ ప్రాంతమంతా ఇప్పుడు వారి అధీనంలో వున్నదని, ఒకటి రెండు పోట్లాటలు ఇంకా ముంగుట కూడా వచ్చాయనీ అధికార ప్రతినిధి ఒకరు తెల్పారు.

పాక్ గాంగ్ సరస్సువద్ద భారత సేనల వారంగో జులుమంచీ చైనా పాహరాలు కాల్పులు జరుపుతూ వున్నట్టు చైనా పత్రికలు నేడు మొదటిపుటలో ప్రకటించాయి. చైనా సేనలు ఎదురు కాల్పులు జరపలేదట.

ఆక్టోబరు 24 వ తేదీ ప్రతిపాదనల ప్రాతిపదికగా భారతదేశంతో సంప్రదింపులకు సిద్ధమేనని ప్రధాని చౌ ఎన్ లై క్రితం గత్రి పునరుద్ఘాటించిన వృత్తాంతం కూడా మొదటి పుటలలో ప్రచురించబడింది.

వలాంగ్‌వద్ద పోరు

పారిస్, నవంబరు 6: భారత చైనా ఈశాన్యప్రాంతంలోని వలాంగ్ వద్ద గల భారతసేనలు అక్కడి [illegible] రక్షకులు చైనా [illegible] రక్షణకు [illegible] 20 మంచీ [illegible] కూడా [illegible] నవంబరు 2, 4 తేదీలలో చైనా భారత సేనలు 200 పైచిలుకు సుళ్ళు పేల్చాయట.

ఇంతేగాక, భారత విమానాలు చైనా పరిహద్దును ఉల్లంఘించి, చైనా ప్రాంతంలో గిరికీలు కొట్టి, గస్తీ పనులు చేయటం అదేపని గా జరుగుతోందట. నవంబరు 2-వ నుంచీ కనీ, చయిగ్ పరిసరాలలోని చైనా ప్రాంతంపై భారతవిమానాలు 5 పర్యాయాలు ఎగిరాయట.

సమితి కార్యదర్శికి ప్రధాని లేఖ

ఐక్యరాజ్యసమితి, నవంబరు 6: చైనా దురాక్రమణపట్ల సంధి షరతులపట్ల భారతదేశం విధానాన్ని వివరిస్తూ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అన్నిదేశాలకు అందచేసిన లేఖ సమితి కార్యదర్శి శ్రీ థాంట్‌కు కూడా నేడు అందజేయబడింది.

సమితిలో శాశ్వతభారతప్రతినిధి శ్రీ చక్రవర్తి దీనిని శ్రీ థాంట్‌కు అందజేశారు.

యుద్ధంలో చేరాలని రాయబారి ఉత్సాహం

అంకారా, నవంబరు 5: తమను యుద్ధసేవకు పిలువవలసి వస్తే చైనాతో పోరాటానికి తిబెట్టుకు పంపించవలసిందని కోరతూ టర్కీలోని భారతరాయబారి, శ్రీ జె. కె. అతిల్ భారత ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ అతిల్ ను ఇథియోపియాలోని అడిస్ అబాబాకు బదిలీ చేయనున్నారు. బదిలీని అపవలసిందిగా వారు భారత ప్రభుత్వాన్ని కోరారు.

చైనా దండయాత్ర పతిఘటనకు కృతనిశ్చయత

పార్లమెంటుకు నెహ్రూ తీర్మానం: 8 మొదలు మూడు రోజులు చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 5: 8 వ తేదీన సమావేశంకానున్న పార్లమెంటులో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ భారతభూమినుండి చైనా దురాక్రమణదారులను సాగనంపడం విషయంలో ప్రజల దృఢ నిశ్చయాన్ని ఆమోదించవలసిందిగా, ఆ నిశ్చయాన్ని ప్రతిబింబించవలసిందిగా పార్లమెంటును కోరగలరని తెలుస్తున్నది.

ఈ విషయాన్నిగూర్చి ఒక తీర్మానం తయారుచేయబడింది. శ్రీ నెహ్రూయే దానిని లోక్‌సభలో ప్రతిపాదిస్తారు. ఇదే ప్రధానంగా పార్లమెంటులో చర్చింపబడుతుంది.

ఇదేగాక, రాష్ట్రపతి ప్రకటనను ఆమోదించవలసిందిగా పార్లమెంటును కోరతూ మరొక తీర్మానం ఇంకొకటివుంది. ఈ తీర్మానంలో చైనా దండయాత్రను నిరోధిస్తూ ప్రాణాలు అర్పించి వీరస్వర్గాన్ని అలంకరించిన భారతీయులకు జోహార్లు అర్పిస్తుంది

అంతేగాక కీలక సమయంలో భారతదేశాన్ని ఆదుకున్న మిత్రరాజ్యాలకు తీర్మానం కృతజ్ఞతాభివందనాలు అర్పిస్తుంది.

నవంబరు 8 మొదలు మూడురోజుల పాటు పార్లమెంటులో అత్యవసర పరిస్థితిగూర్చి, చైనా దండయాత్ర, దాన్ని నిరోధించడానికి అవలంబించిన చర్యలు మొదలైన విషయాలనుగూర్చి చర్చ జరుగుతుంది. ఈ చర్చను శ్రీ నెహ్రూయే ప్రారంభిస్తారు.

ఈ సందర్భంలో శ్రీ నెహ్రూ ప్రతిపాదించే తీర్మానంలో, పభివారి విశ్వాసాన్ని కోరడం అంటూ లేకపోయినా, దాదాపుగా తన ప్రభుత్వి చైనా దురాక్రమణను నిరోధించడానికి అవలంబించిన అమోదించవలసిందని కోరడం జరుగుతుంది. అనగా తిమ ప్రభుత్వంపట్ల విశ్వాసాన్ని ప్రకటించవలసిందిగా శ్రీ నెహ్రూ ఈ తీర్మానంలో పార్లమెంటును భిన్నంతరంగా కోరబోతున్నారు.

రాజ్యసభలో ఈ తీర్మానాన్ని జేకే యాంగ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రతిపాదిస్తారు.

ఈ తీర్మానం పాఠం నేడు పార్లమెంటు సభ్యులకు అందజేయబడింది. చైనా పంచశీలను ఎట్లా భగ్నంచేసింది. వివరంగా దురాక్రమణచేసింది. అనంతరం దండయాత్రకుదిగింది ఈ తీర్మానం వివరిస్తున్నది. చైనా దండయాత్రను ఎదుర్కొనడంలో భారతదేశపు సాగించిన పోరాటాన్ని అభినందించి, మృతవీరులకు జోహార్లు అర్పిస్తున్నది.

సైన్యానికి సుఖసౌకర్యాలు: సైనికులకుటుంబాలకుసహాయం

చైనా యుద్ధోన్మాదుల మాట తభావతు

యుగోస్లావ్ కమ్యూనిస్టు పత్రిక ఖండన

బెల్‌గ్రేడ్, నవంబరు 5: మెక్ మహాన్ పరిహద్దులను చైనా అతిక్రమించడాన్ని నేడు యుగోస్లావ్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక బోర్బా ఖండించింది.

చైనా ఈ అతిక్రమణ పనిగా చదరానిది అని బోర్బా స్పష్టం చేసింది.

చైనా సేనలు పూర్వపు తమ స్థావరాలకు పోవాలని, అప్పుడే మంతిచాలకు తిను వాతావరణం ఏర్పడుతుందని ఈ పత్రిక సూచించింది.

చైనావారు కూడా ఈమధ్య దాకా ఈ సరిహద్దును గౌరవిస్తూ వచ్చారని, ఇప్పుడు దానిని సైనిక బలప్రయోగంతో అతిక్రమించడం ఎవ్వరూ సహించరాని విషయం అని బోర్బా విశదం చేసింది.

121 తులాల వెండి పాత్రలు

దిగంబర్ జైన దేవాలయాల విరాళం

జైపూర్, నవంబర్ 5: భిల్వారా దిగంబరి జైన దేవాలయాలనే జాతీయ రక్షణనిధికి 121 తులాల బరువుగల వెండి పాత్రలు బహూకరించబడ్డాయి. జైపూర్‌లోని దిగంబర జైనులు రు 1100 సొమ్మును నిధికి సేకరించారు.

1963 జనవరి 1 కి అణ్వాస్త్ర పరీక్షలు రద్దు

అగ్రరాజ్యాలకు సమితి రాజకీయ సంఘం సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, నవంబరు 5: 1963 జనవరి 1 నుంచి అన్ని రాజ్యాలు అణ్వాస్త్ర పరీక్షలను ఆపివెయ్యాలని సమితి రాజకీయ సంఘం నేడు తీర్మానించింది.

అణ్వాస్త్ర పరీక్షా నిషేధాన్ని గురించి అన్ని సంవాయిదా తీర్మానంలోని ఈ పేరును నేడు ఈ సంఘం ఆమోదించింది.

ఆకాశంలోను భూమిమీద, నీటిలోను ఈ పరీక్షలు జరుపుతూవుండగా, సూర్యుడిలోను పరీక్షలు ఆపడాన్ని గురించికూడా ఒప్పందం ప్రయత్నిస్తూ వచ్చి అంగీకరింపబడేవ తీర్మానం భగ్నం అణ్వాస్త్ర రాజ్యాలు కోరుతున్నది.

తీర్మానానికి అనుకూలంగా 81 రాజ్యాలు, వ్యతిరేకం 1 రాజ్యాలు ఓటు చేశాయి. 25 మంది ఓటు చేయలేదు.

అమెరికా బ్రిటన్‌లు అభ్యంతరం తెలియజేసినా, ఈ తీర్మానం అణ్వాస్త్ర పరీక్షలను పూర్తిగా నిషేధించింది. 1963 జనవరి 1 లోగా ఈ పరీక్షలను పూర్తిగా ఆపివెయ్యాలని స్పష్టం చేసింది.

భూగర్భ పరీక్షలకు సంబంధించి అమెరికా బ్రిటన్‌లు ప్రవేశపెట్టిన సవరణను కూడా రాజకీయ సంఘం తిరస్కరించింది. భూగర్భ పరీక్షలను కూడా ఆపాలని, అట్టి పరీక్షలు జరిగినట్లు అనుమానం కలిగితే అంతర్జాతీయ కాస్త్రజ్ఞ సంఘంచేత పరిశీలన చేయించాలని ఈ సవరణ కోరుతున్నది.

అసలు అణ్వాస్త్రపరీక్షలనే పూర్తిగా నిషేధిస్తూ అందుకు తగిన పర్యవేక్షణ ఏర్పాట్లతో కూడిన ఒప్పందాన్ని త్వరగా కుదుర్చుకోడానికి ప్రయత్నించాలంటూ బ్రిటన్ అమెరికా ప్రతిపాదించిన ఇంకో తీర్మానాన్ని కూడా రాజకీయ సంఘం 70-12 ఓట్లతో ఆమోదించింది.

జాతీయ రక్షణ నిధిని వినియోగించే పద్ధతి

మొరార్జీ ప్రభృతులతో నిధికార్యవర్గం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబరు 5: జాతీయ రక్షణ నిధికి వసూలైన మొత్తాన్ని సైన్యంయొక్క సుఖసౌకర్యాలకోసము, వారి కుటుంబాలకు సహాయం చెయ్యడంకోసమూ వినియోగించబడుతుందని. అందుకోసమే ఆ నిధిని వినియోగించాలని జాతీయ రక్షణనిధి సంఘం నేడు నిర్ణయించింది.

ప్రధానమంత్రి అధ్యక్షతన ఈ సంఘం నేడు ఇక్కడ సమావేశమై, దీనికి ఒక కార్యవర్గాన్ని గూడా ఏర్పాటు చేసింది. శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ టి. టి. కృష్ణమాచారి, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ఢిల్లీ మేయరు, శ్రీమతి ఇందిరా గాంధీతో కార్యవర్గంలో సభ్యులుగా నియమింపబడినవారు. అయితే ప్రధానమంత్రి సభ్యులు ఎవరైనా వారే కార్యవర్గం సమావేశాలకు హాజరౌతూ వుండవచ్చు.

ప్రతిరాష్ట్రమూ ఈ నిధిని వసూలు చేస్తుంది గనుక, అందుకు సంబంధించిన నిబంధనలను చేసే అధికారం ఈ సంఘం ఆయా రాష్ట్రాలకే ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించిన సంస్థలకు సంఘాలకు మాత్రమే ప్రజలు తమ విరాళాలు ఇవ్వవలసి వుంటుంది.

ప్రతిరాష్ట్రంనుంచి అందిన విరాళాలకు వేరువేరు ఖాతాలను నెలకొల్పాలని ఈ సంఘం నిర్ణయించింది. ఏ రాష్ట్రంనుంచి ఎంతఎంత అతడ ఆ రాష్ట్రంకోసాకు జమచేస్తారు.

ఏ పథకానికి ఆ పథకం విధి వివరాలు ప్రకటిస్తారు.

రాష్ట్రప్రభుత్వ సంఘాలు నిర్మించగా మిగిలిన, వసు రూపంలో, అనగా దుప్పట్లు, జంపఖానాలు, మందులు మొదలైన వాటిరూపంలో లభించే విరాళాలనుకూడా గ్రహించి పంపించాలని ఈ సంఘం తీర్మానించింది.

నేటి సమావేశానికి సంఘం అధ్యక్షులే గాక, వివిధ రాష్ట్రాలముఖ్యమంత్రులు అధ్యక్షులుగా వచ్చి పాల్గొన్నారు.

భారత్ సేవక్ సమాజ్ కార్యక్రమం

జాతీయ రక్షణకుగాను భారత్ సేవక్ సమాజ్ నేడు సప్తసూత్రి ప్రణాళికను ప్రకటించింది. ఇందులోని అంశాలు ఇవి. (1) సైనికుల కుటుంబాలకు సహాయం (2) సమాజంలో ధైర్యస్థైర్యాలు కొడిగట్టకుండా మాడటం (3) రక్షణబాలలకు అవసరాల నిమిత్తం నిర్మాణ కార్యక్రమాన్ని అమలు జరపడం (4) పరులు పెరగకుండా చూడటం (5) సేవాదళాల ఏర్పాటు (6) పొదుపు ఉద్యమాన్ని ప్రచారం చెయ్యడం (7) పౌర రక్షణ కార్యక్రమాల తోడ్పాటు.

కమ్యూనిస్టుపార్టీ చైనా తీర్మానం

తాను ఆమోదిస్తున్నట్లు సుందరయ్య ప్రకటన

హైదరాబాదు, నవంబరు 6: కమ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం చైనా దురాక్రమణపై చేసిన తీర్మానంతో ఏకీభవించనందున కార్యవర్గములో వుండమని తెలియజేశామని వచ్చిన వార్తలు కొట్టివేస్తూ పార్టీ జాతీయ కార్యవర్గము ఒకరీతిగా నమ్మకమే చేశాక కమ్యూనిస్టుగానే దానిని తలదాల్చక తప్పదల, తన దాన్నితీరుతుందని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఇవాళ ఆంధ్రపత్రికప్రతినిధికి చెప్పారు. శ్రీ సుందరయ్య నిన్న ఢిల్లీనుండివచ్చి ఇవాళ విజయవాడ వెళ్లారు.

భవిష్యత్ కార్యక్రమాన్ని గూర్చి అడిగా 'భారతప్రభుత్వమువారి వైఖరి ఎల్లా వుంటుందో గమనించాలిగదా' అన్నారు.

కలకత్తా, నవంబర్ 5:- మార్టిన్ బర్న్ సంస్థలు నేడు జాతీయరక్షణనిధికి రు. 25 లక్షలు విరాళ మిచ్చాయి.

చైనా దండయాత్ర

ఖండించి, మన్నించకు

ఛాంపియన్ రోలింగు షట్టర్లు

వాడండి

తయారుచేయువారు:

చోడే అప్పారావు & సన్సు

పోస్టు బాక్సు నెం. 8, కాకినాడ (A.P.) SWASTIK

పొగత్రాగేవారి సందేహము! దూమపాన ఆదారం,



అన్ని సమయాలందునూ మీరు నిరాటంకంగా దూమపానం చేయుటకు వీలుండదు. ఉదాహరణకు, రోగి గదిలో రోగివుక్కుతై కోలుకుంటున్న రోగి దూమపానం చేయుచుండేనే మీరు నిరాటంకంగా దూమపానం చేయవచ్చును. ఆధ్యాత్మికమైనవి, కర్మక్రియలు యదా విధిగా జరిపేసమయాలందు దూమపాన నిషేధం అత్యుత్తమం.

దూమపానమునకు, బహూకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి

పనామా

ఇవి చివరి దమ్ము వరకూ మంచివి

ఆంధ్ర సంస్థానపు అర్థిక గోల్డన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు-56.

భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ

Greens' Advtg.

గంటల సమాచారం

శ్రీ శుభకృత్ సం॥ కార్తీక మాసం 1962 నవంబరు 7 బుధవారం దుర్ముహూర్తం రా. 8-15 నుండి 9-03 వరకు సా. 5-52; వర్జ్యం రా. 11-43 నుండి 1-11 వరకు.

శుభ ఏకాదశి నవంబరు 8 గురువారం ఏకాదశి సా. 5-21; పూర్వాషాఢ ప. 3-50; వర్జ్యం రా. 12-27 నుండి 1-53 వరకు.

ఆంధ్రపత్రిక

ఉడుపలేయని యొవరింపని
పరపర యుప్రయము తన మనంబున పగు దా
పొడుపు పని సేయనిపుడి
పరాయణము పరమధర్మపథములు సెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృత్ సం॥ కార్తీక మాసం ॥ దశమి
బుధవారం

మాస్కోపత్రికల ధోరణి

భారత చైనా సరిహద్దు వివాదంలో సోవియట్ ప్రభుత్వ వైఖరిని ప్రతిబింబిస్తూ ఆ దేశపు కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా వస్తున్న సలహాలను భారత ప్రభుత్వం పాటించినట్లయితే, దురాక్రమణదారుకు దాసోహమని అడిగినదంతా అర్పించడం తప్ప మరోటి ఉండదు. ఈ పత్రిక వారంరోజులక్రితం వ్రాసిన తొలి సంపాదకీయంలో, మెక్‌మాహన్ రేఖ అక్రమమైన సరిహద్దని బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అక్రమంగా రుద్దారని చెబుతూ దురాక్రమణ విస్తరణ దురుద్యమాన్ని సమర్థించింది. అంతేగాక అక్టోబరు 24 న చైనా ప్రతిపాదించిన త్రివిధ ప్రతిపాదనలు న్యాయమైనవని, చేయదగినవి గా వాటిని అమోదించి, భారత దేశం చర్చల కుపక్రమించాలని సలహా ఇచ్చింది; మొన్న నవంబరు 6 న వ్రాసిన మరో సంపాదకీయంలో వెంటనే యుద్ధాన్ని నిలిపించి, రౌండ్ టేబిల్ సమావేశం ద్వారా పరిష్కారం కుదుర్చుకోవాలని హితబోధ చేసింది.

సరిహద్దు వివాదాన్ని శాంతంగా చర్చలద్వారా తేల్చుకోవాలన్నదే ఆదినుంచీ భారత ప్రభుత్వవిధానం. ఇందుకు ఎన్నిసార్లో ప్రయత్నించడం, చైనా వైఖరివల్ల ఈ ప్రయత్నాలు వమ్మైపోవడం రష్యాకు తెలియనిదికాదు. ఇదివరకు, భారత భూభాగంపై చైనా దురాక్రమణ పూర్తిగా వైదొలగాలన్న షరతు విధించిన భారత ప్రభుత్వం ఒక మెట్టుదిగి నీఫాలో దురాక్రమణ చేసిన ప్రాంతాలను ఖాళీచేస్తే చర్చలకు అంగీకరించిన సంగతికూడా తెలిసినదే. తుదకు సెప్టెంబరు 8 కి పూర్వం ఉన్న స్థావరాలకు చైనాసేనలు మరలిపోవాలన్న వాదంకూడా విరమించుకుని, ఆరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు తన చతుస్సూత్ర పథకంలో సూచించినట్లు, ఈ దండయాత్ర ప్రారంభంకాక పూర్వం అక్టోబర్ 20 న ఏయే స్థావరాలలో ఉన్నారో ఆ స్థావరాలకు చైనాసేనలు మరలిపోతే సంప్రదింపులకు భారత్ ఒప్పుకున్నది. చర్చలద్వారా వివాదాన్ని తేల్చుకోవాలన్న భారత అభిమతానికి ఇంతకన్నా వేరేనిదర్శన మేమి కావాలి? ఆసియా ఆఫ్రికా దేశాల మధ్య వర్తిత్వాన్ని ప్రోత్సహించి కూడా నాసర్ పథకాన్ని చైనా తిరస్కరించిందంటే, బల ప్రయోగంవినా, ఈ వివాదం పరిష్కారానికి చైనా మరో మార్గాన్ని కాంక్షించడం [illegible] అంగీకరించి, బఫర్‌లో విశాల ప్రదేశాలు, ఈశాన్య సరిహద్దున ఇటీవలి దండయాత్రలో కోల్పోయిన ప్రాంతం చైనాకు దత్తంచేసి, చైనా దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బేరానికి దిగడమన్న మాటే. చైనాసేనలు భారత భూభాగంలోచాలాలోపలికివచ్చి, విశేష ప్రాంతాన్ని ఆక్రమించుకున్న సంగతి ప్రావ్దాకు తెలియకకాదు. తెలిసి దురుద్దేశ్యంతో భారత్ ను నష్టపరచాలని చేస్తున్న సూచనే ఇది.

ఆసియాలో రెండుపెద్దదేశాలైన భారత్ చైనాల మధ్య యుద్ధాన్ని కొనసాగించాలని పాశ్చాత్య సామ్రాజ్యవాది వర్గాలు కుట్ర పన్నుతున్నాయని, అందుకే ఆయుధాలిచ్చి రెచ్చగొడుతున్నాయని ప్రావ్దా పత్రిక విమర్శించింది. ఈ విమర్శలో ఏమాత్రం అర్థంలేదు. భారతదేశం సర్వ స్వతంత్రాధికారంగల దేశం. ఇన్నాళ్లూ అనుసరిస్తూవచ్చిన తటస్థ విధానాన్ని వదులుకోకుండానే తన ప్రాదేశిక సుస్థిరతను, స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి శాయశక్తులా ప్రయత్నిస్తూ, తన సైన్యాలకు కావలసిన ఆయుధ సామాగ్రికోసం అన్నిదేశాల సహకారాన్ని అర్థించింది. ఈ ఆయుధాలను ఉచితంగా కాకడబ్బిచ్చే కొనుక్కుంటోంది. రష్యా, మొదలైన కమ్యూనిస్టు దేశాలనుండిసైతం, అవి అమ్మడానికి ఇష్టపడితే కొనడానికి భారత్ సిద్ధంగా ఉంది. ఇందులో పాశ్చాత్యదేశాల ప్రమేయము, సామ్రాజ్యవాది వర్గాల కుట్ర ఏమిటో బోధపడదు. సైనికంగా బలహీనమైన దేశము, బలీయమైనమరో దేశం దురాక్రమణకు గురియైనప్పుడుకూడా, తనసైనిక బలాన్ని పెంపొందించుకోకుండా దురాక్రమణకు బలికావాలనే ప్రావ్దా ఉద్దేశ్యమా? రష్యా ఇదివరలో ఇలా ఎన్నిదేశాలకు ఆయుధ సహాయం చేయలేదు. క్యూబాలో రాకెట్ స్థావరాలు సైతం నిర్మించలేదా? చైనా భారత దేశాల మధ్య యుద్ధం ఆసియా అంతటికి అనర్థమంటూనే, చైనాకు కావలసిన నవీన ఆయుధసామాగ్రి పెట్రోలియం వగైరా సప్లయిచేస్తూ చైనా దురాక్రమణను రష్యా ప్రోత్సహించడం సబబైనపనేనా? తాము చేస్తున్న పని ఎవరికీ తెలియదన్నట్లుగా, ఆపదలో చిక్కుకున్న భారతదేశానికి అదైనా వాణిజ్యపరళిలో ఆయుధాలు సహాయంచేస్తున్న పాశ్చాత్య దేశాలను నిందించి ప్రయోజనమేమిటి?

తటస్థ విధానాన్నుండి మరల్చి భారతదేశాన్ని పాశ్చాత్య సైనిక కూటాలలో చేర్చడానికి అభివృద్ధి నిరోధక వర్గాలుయుద్ధోన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయని ప్రావ్దావాపోయింది. భారత అభివృద్ధి నిరోధకులు సంగతి ఏమోగాని, భారతదేశం తటస్థవిధానాన్ని వదులుకోవలసిన పరివర్తనే సంభవిస్తే అది చైనా దురాక్రమణను రష్యా తదితరమైన కమ్యూనిస్టు దేశాలు బలపరచి యుద్ధాన్ని విస్తృతం చేయడం ద్వారానే జరుగుతుంది.

చైనాతో యుద్ధం భారతదేశానికి నష్టదాయకమనీ, పరిమితమైన భారత ఆర్థికసంపదనీతో హరించుకుపోతోందని ప్రావ్దా జాలి దలచింది. భారీ యుద్ధాన్ని నిర్వహించగల ఆర్థికస్తోమతు భారతదేశానికి లేనిమాట నిజమే. కాని భారత ఆర్థికాభివృద్ధి కృషిని భారత ప్రజాభ్యుదయాన్ని భగ్నంచేయాలని విశాల భారత భూభాగాలను స్వాహా చేయాలని దురహంకారంతో చైనా తెచ్చిపెట్టిన ఈ యుద్ధంలో ధర్మపోరాటం వినా భారత్ కు మరో గత్యంతరం లేదని ప్రావ్దా గ్రహించాలి.

చైనా తన సోదరుడని, భారత్ తనకు మిత్రమని ఈ వివాదంపట్ల రష్యా మొసలి కన్నీరు కార్చేకన్నా ఈ వివాదంలో గల ధర్మాధర్మాలను సాకల్యంగా తెలుసుకొని, చైనాకు నచ్చచెప్పి, యుద్ధ విముఖం చేయడం రష్యా కర్తవ్యం. ఆ కర్తవ్యాన్ని నిర్వహిస్తే భారత్ కే గాదు, ఆసియాదేశాలన్నింటికి మేలుచేసిన దవుతుంది.

పాక్‌తో రాజీ లేనంతవరకు ఆయుధాలు సంపరాదట

భారత్‌పట్ల పాశ్చాత్యుల సానుభూతికి అయూబ్ ఆక్రోశం: తమ ప్రజల భీతిపై బెదిరింపు

రావల్పిండి, నవంబర్ 5: చైనా దురాక్రమణ అరికట్టేందుకై అమెరికా, బ్రిటన్‌లు భారత్‌కు పెద్దపెట్టున ఆయుధ సామగ్రి సప్లయి చేస్తున్నఫలితంగా చైనా భారత్‌ల మధ్య పోరు మరింత విస్తృతమూ, సుదీర్ఘమూ అయ్యే ప్రమాదముందని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నేడిక్కడ పేర్కొన్నారు.

విదేశీ వ్యవహారాలపైన, రక్షణ వ్యవహారాలపైన తనకు సలహాయిచ్చే ప్రముఖులతో రెండురోజులపాటు సంప్రతింపులు జరిపిన అనంతరం శ్రీఅయూబ్ ఖాన్ ఒక ప్రకటనచేస్తూ భారత్-పాకిస్తాన్‌లమధ్య సంపూర్ణ పరిష్కారం లేనిదే భారత్‌కు ఆయుధాలు కుప్పతిప్పలుగా పడడంవల్ల అవి పాకిస్తాన్ ప్రయోగించబడవచ్చునని తీవ్రంగా దోళనలు మరింత హెచ్చగలవని కూడా అన్నారు.

కాశ్మీర్ సమస్యపై న్యాయమైన, గౌరవప్రదమైన రాజీ ప్రాధాన్యాన్ని గుర్తించవలసిందని, కాశ్మీర్ సమస్య పరిష్కారమైంది అంటే ఉభయదేశాలకు ఆందోళన పోగలదని, అదే ఒక పెద్ద లాభమని గమనించవలసిందని భారత ప్రభుత్వాన్ని కోరారు.

"భారత్‌ను బలపరచం"

పాక్‌మంత్రి ప్రకటన

కరాచీ నవంబరు 5: చైనాతో సరిహద్దు సంఘర్షణ విషయంలో భారత్‌ను పాకిస్తాన్ బలపరచజాలదని పాక్ సహజ సంపదలశాఖామంత్రి శ్రీ భుట్టో నేడిక్కడ పేర్కొన్నారు.

"కాశ్మీర్ నుంచి భారత్ వైదొలగాలి" అన్న ప్రాతిపదికపై తప్ప మరి దేనిపై నా చర్చించేందుకు పాకిస్తాన్ సిద్ధంగా లేదనికూడా ఆయనఅన్నారు.

చైనాతో మైత్రి అవశ్యకతను వివరిస్తూ "చైనాతో పాకిస్తాన్‌కు శత్రుత్వం లేదు. మన మైత్రి కొనసాగుతుంది" అని వార్తాప్రచ్చారు.

శనివారంనాడు జరిగిన పాకిస్తాన్ మంత్రివర్గ ప్రత్యేక సమావేశంలో చైనా-భారత్ పరిహద్దు వివాదంపై అతిముఖ్య నిర్ణయాలు [illegible] డించారు.

బర్మాచే పాకిస్తాన్ వైఖరి ఖండన

రంగూన్, నవంబరు 5: ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో భారత్-పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న వైఖరిని ఖండిస్తూ అనన్య ప్రచారంకల ఆంగ్లదినపత్రిక "నేషనల్" సంపాదకీయం వ్రాసింది.

భారత్‌ను అడుగుతున్న అమెరికా, బ్రిటన్, కెనడాలను "నేషనల్" ప్రస్తుతించింది.

బల్గేరియాలో స్టాలిన్ విస్టుల అపజయం

ప్రధాని, ఉపప్రధానులకు పదవీచ్యుతి

సోఫియా, నవంబరు 5: బల్గేరియా ప్రధానమంత్రి శ్రీ ఆంటన్ యుగోవ్‌ను ఉపప్రధాని శ్రీ జార్జి సాంకోవ్‌ను అధికారం కమ్యూనిస్టుపార్టీ పదవులలోంచి తొలగించడమేగాక, పార్టీ నుంచిగూడా బహిష్కరించింది.

సోవియట్ న్యాయ మంత్రాలను ఉల్లంఘించినందువల్ల వీరికి ఈ శిక్ష విధింపబడింది.

ఈ ఇద్దరినేగాక ఇంకో ఆరుగురికి కూడా పార్టీలో పదవులు తొలగడమో లేక పోతే క్రిందకు దింపడమో జరిగింది.

బల్గేరియాలోని స్టాలిన్‌వాదులపై పార్టీ కార్యదర్శి శ్రీ తోడోర్ ఝివకోవ్ విజయంగా ఇది భావించబడుతోంది.

శ్రీ ఝివకోవ్ బల్గేరియా కమ్యూనిస్టుపార్టీ 8 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ రష్యా విధానాలను అభినందించారు.

పశ్చిమ జర్మనీ ప్రభుత్వం

ప్రతిష్టంభన రద్దు:

బాన్, నవంబరు 5: పశ్చిమజర్మనీ మిత్రమండలి ప్రభుత్వంలో ఏర్పడ్డ ప్రతిష్టంభనం నేటితో తొలగిపోయింది.

ఇతఃపూర్వం రాజీనామా విస్తానన్న మంత్రులు, ఆ ప్రయత్నాన్ని విరమించారు.

కాని "స్పీగెల్" పత్రిక వ్యవహారాన్ని పురస్కరించుకొని, పశ్చిమ జర్మనీ రక్షణశాఖ కార్యదర్శికి సెలవుఇచ్చి పంపించారు. న్యాయశాఖ కార్యదర్శిని బర్తరఫుచేశారు.

"పాక్ సహజ వనరులు విక్రయం"

ఆరోపణ: ఖండన

కరాచీ నవంబరు 5: పాకిస్తాన్ సహజ వనరులు విక్రయించబడుతున్నాయని ఆరోపణ చేయబడింది.

ఈ ఆరోపణ ఖండించబడింది.

శ్రీ ఫెలిక్స్ బండారనాయకే

తిరిగి సింహళ ప్రభుత్వంలో చేరిక

కొలంబో, నవంబరు 5: శ్రీ ఫెలిక్స్ బండారనాయకే తిరిగి సింహళ ప్రభుత్వంలో చేరారు.

6 నెలల క్రిందట ఈయన రాజీనామా చేశారు. ఇప్పుడు ఈయన మంత్రిగానే గాక, ప్రధాన మంత్రికి పార్లమెంటరీ కార్యదర్శిగా కూడా పనిచేస్తారు.

ఈయనకు ఏ శాఖమీద ఆధిపత్యం లేదు.

ఇవ్వాళ్ళ ఆయన ప్రమాణస్వీకారం కూడా చేశారు.

నోబుల్ శాంతిబహుమతి

ఈ సంవత్సరం ఎవ్వరికి ఇవ్వరు

ఆస్లో, నవంబరు 5: ఈ సంవత్సరం నోబుల్ బహుమానాన్ని ఎవ్వరికి ఇవ్వడం అంటూ వుండదు. ఇట్లా అని నార్వే పార్లమెంటు నిర్ణయించింది.

ఈ సంవత్సరం ధనాన్ని వచ్చే సంవత్సరం బహుమతికి ఉపయోగిస్తారు.

చైనాసేన వెనక్కి వెడితేనే చర్చలు

కృశ్చేవ్‌కు నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 5: చైనాసేనలు సెప్టెంబరు 8-కి పూర్వం వున్న స్థానాలకు మళ్లిపోతేనే చైనాతో సంప్రతింపులు సాధ్యమని ప్రధాని నెహ్రూ నేడు సోవియట్ ప్రధానికృశ్చేవ్‌కు వ్రాసిన ఉత్తరంలోపునరుద్ఘాటించినట్లు తెలిసింది.

అట్లాకాక, ప్రస్తుతం 'వాస్తవంగా అదుపులోవున్న ప్రాంతం' ప్రాతిపదికగా సంప్రతింపులు జరగటమంటే భారతదేశం ఒత్తిడికిలొంగి, శరణువేడినట్లే కాగలదని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారట.

పోరాటం విరమించి, షరతులు ఏమీ పెట్టకుండా చైనాతో సంప్రతింపులు తిరిగి ప్రారంభించ వలసిందని శ్రీ కృశ్చేవ్ తమ ఉత్తరంలో కోరినట్లు తెలిసింది.

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, ఘనా అధ్యక్షుడు నుక్రుమా శ్రీ నెహ్రూలాగడ వ్రాసిన ఉత్తరాలకు జవాబులు పంపినట్లు తెలిసింది. ఇవి విదేశాంగ వ్యవహారాలశాఖ పరిశీలనలో వున్నాయి.

ప్రభుత్వ వైఖరి విశదీకరణ

ఈ సరిహద్దు తగాదా సందర్భంలో మధ్యవర్తిత్వం గురించివచ్చిన వివిధ ప్రతిపాదనలకు జవాబుగా ప్రభుత్వం తన వైఖరిని ఈవిధంగా విశదీకరించినట్లు తెలిసింది: ఎటువంటి సంప్రతింపులు జరిగాలన్నా పరిష్కారం ముందు, కనీసపక్షం, నీఫాలోనూ కూడా ఈ సంవత్సరం సెప్టెంబరు 8-కి ముందు వున్న పరిస్థితి ఏర్పడాలి.

(అంటే టిబెట్టుకూ భారతదేశానికి మధ్య అంతర్జాతీయ సరిహద్దు అయిన మెక్‌మాహన్ రేఖగురించి ఏ పరిస్థితిలోనూ తర్కలకు తావకాశం వుండదన్నమాట) ఆ పరిస్థితి ఏర్పడిన మీద టర్రెండు జేశాల మధ్య సరిహద్దు తగాదాను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవటానికి సంప్రతింపులు ప్రారంభం కావచ్చు. లడాక్‌కు సంబంధించిన చర్చ, ఉద్యోగుల నియోగిక ప్రాతిపదికగా జరగవచ్చు.

పోరాటం విరమించాలనీ, ప్రస్తుతం వాస్తవంగా అదుపులోవున్న ప్రాంతపు హద్దునుంచి ఉభయపక్షాలూ 20 కిలోమీటర్లు ఉపసంహరించుకోవాలనీ చైనా చేసిన ప్రతిపాదన అస్పష్టంగా వున్నందువల్లనే కాక, మరి రెండు కారణాలవల్ల కూడా అంగీకారయోగ్యంగా లేదు.

ఒకటి: ఈ సూచనకు ఆధారం 1959 నవంబరులోనే చైనా చేసివున్న ప్రతిపాదన. అప్పుడే అది సముచితమైనది కాదని, నిదానంగా ఆలోచించివమిదట తిరస్కరించబడింది. అటువంటిది చైనావారు పెద్ద పెట్టున దండయాత్ర ప్రారంభించిన తర్వాత ఇప్పుడు అంగీకారయోగ్యం ఎట్లా అవుతుంది?

రెండు పశ్చిమరంగంలో సంప్రదాయబద్ధమైన శ్రేణిని రెండుపక్షాలూ దాటరాదని చైనా చేసిన సూచన మెక్‌మాహన్ రేఖకు వర్తించదు. ఏతావతా వారు అనేదానికి అర్థం ఏమిటంటే లడాక్‌లో దురాక్రమణద్వారా వశమైనదానిని అట్టే పెట్టుకొంటారని నీఫాకు సంబంధించినంత వరకూ ఇది తాత్కాలికమైన ఏర్పాటే అవుతుంది. ఈ విధమైన సూచనను ఆత్మగౌరవంగల ఏ ప్రభుత్వమూ అంగీకరించజాలదు.

ఈ యీ పరిస్థితులలో చైనాతో సంప్రతింపులద్వారా శాంతి ఏర్పడుచుకోవటానికి అవకాశం కనుచూపు మేరలో ఎక్కడా కనిపించటంలేదని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు.

విదేశాంగ వ్యవహారాలశాఖ, చైనాతో మన సరిహద్దు కలతలకు క్రమేపీ ఏవిధంగా సుప్రతిష్ఠమైందో వివరించే ఒక పుస్తకాన్ని నేడు ప్రచురించారు. ఈ సరిహద్దు ఎన్నడూ నిర్ణయపడలేదనే చైనావాదం నిరాధారమైనదని నిరూపించే విషయాలు ఈ పుస్తకంలో వున్నాయి. అంతేగాక, ప్రతిపాదనలు చేయటం వాటిని మాటుగా పెట్టుకొని దురాక్రమణ జరపటం చైనా విధానంఅని నిరూపించే విషయాలుకూడా ఇందులో వున్నాయి.

మార్కెట్ ధరలు

హైదరాబాద్, నవంబర్ 6: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1. నన్నబియ్యం	63/80
2. దొడ్డుబియ్యం	47/51
3. అక్కులబియ్యం	55/59
4. సంబరి 19 బియ్యం	48.50/55
5. గొట్టిబియ్యం	45/46
6. నెం. 24 బియ్యం	67/68
7. ఎస్. కె. పి. బియ్యం	64/65
8. కుసుమ బియ్యం	60/61
9. కె. 12 బియ్యం	63/64
10. ఢిల్లీ భోగాలు బియ్యం	61.00
11. తెల్ల జొన్నలు	49/57.50
12. వాస్తి జొన్నలు	38/44
13. పచ్చ జొన్నలు	35/36
14. నమపు	162/180
15. కందులు	62/64
16. ఎర్ర కందులు	58/60
17. పెసలు	46/48.50
18. మినుములు	69 50/73.50
19. లంకలు	
20. శనగలు	48/51
21. ఉలవలు	32.00/33
22. బెల్లము	56/63.50
23. మిర్చి	330/385
24. చింతపండు	90/120
25. ఉల్లిగడ్డ	17/26
26. గోధుమలు	62.50/75
27. ఎర్ర గోధుమలు	
28. కుక్క గోధుమలు	
29. కుసుమలు	69/71
30. నువ్వులు	95/115
31. ఇలాతి పలుకు చిన్నవి	76/85
32. ఇలాతి పప్పు పెద్దది	106/107
33. ఆముదాలు	61.00
34. వత్తి గింజలు	38.75/39
35. నూనె	19.00
37. చిన్న కందిపప్పు	78/80
38. [illegible]	[illegible]
39. శనగ పప్పు	67/69
40. సీర శనగ పప్పు	56/62
41. మినపప్పు	76/77
42. లంక పప్పు	52/55
43. ధనియాలు	55/60
44. ఇలాతికాయ	40/55

బంగారు మార్కెట్

హైదరాబాద్, నవంబర్ 6: నుమ్రాల రాఘవులుగారి చంద్రయ్య వెండి బంగారు వర్తకులు, సిద్దియాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890.

1. బంగారం	108.00
2. ఆశోక నీవుల	108.50
3. నవరసు	92.00
4. వెండి 100 తులాలు	218.00
5. వెండి చిల్లర తులం	2.20

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబర్ 6:

వెండి రెడి	రు. 219.25
బంగారం	రు. 105.50
వరన్ రెడి	రు. 81.00

మద్రాసు

మద్రాసు, నవంబర్ 6:

నవరసు (8 గ్రాములు)	రు. 90.00
వైనూరు బంగారం (10 గ్రాములు)	రు. 114.50
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 112.00
వెండి దిమ్మెలు రెడి (1 కిలో గ్రాం)	రు. 223.50
వెండి చిల్లర ధర 10 గ్రాములు	రు. 2.30

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

గురువారం, నవంబరు 8

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని (విజయవాడనుండి రిలే), 6-55 కార్యక్రమ వివరణ, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 సంగీత పరిచయ కార్యక్రమం, 7-45 భజన్, గీత్, 8-15 హిం. వా. 8-30 విజయవాడ బలే, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ), 1-30 లలిత సంగీత: 1-45 విరామ సంగీతము, 2-00 హైదరాబాద్ బి బలే, 2-10 ఉ. వా. 2-20 బి బలే, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా. 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం, 7-15 మరాఠీ గ్రోతకు, 7-30 మాళవికాగ్ని మిత్రమ్ సంగీత రూపకం, 8-30 (ఢిల్లీ నుండి రిలే), 8-40 విజయవాడ బలే, 9-15 ఉ. వా. 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం (తెలుగు), 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ బలే, 7-45 ప్రసార సమాప్తి,

(49.02 మీటర్లు)

8-00 ఎ బలే, 9-00 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ బలే. 12-10 బి. ఎస్. లక్ష్మీనారాయణ్, 12-30 ఎ బలే, 1-00 పాకాల సావిత్రీదేవి, 1-30 ఎ బలే. 2-00 వాతావరణ సూచన. 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలే, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ఎ బలే, 9-15 ఆంధ్రలో జానపద నృత్య విశేషాలు (ప్రసంగం), 9-30 ఎ బలే, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

[illegible] ప్రసార [illegible] సంగీతశిక్షణ 7-30 ఎస్. కల్యాణరామన్ 8-15 హిం. వా. 8-30 సుందరకర్మి, మూర్తివారాయణమూర్తి క్వాంటెట్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు సాహిత్యపరిచయము: నీతిచంద్రిక 12-10 లలిత సంగీతం: 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే) 1-00 సుందరకర్మి మూర్తివారాయణమూర్తి క్వాంటెట్ 1-30 గానమంజరి 2-00 వాతావరణసూచన.

సా॥ 6-00 స్థానికప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మాళవికాగ్ని మిత్రమ్ యాత్రగానం (హైదరాబాద్ నుండి రిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే 8-40 కాళిదాసుజాతీయ మహాకవి ఆంగ్లగోష్ఠి తెలుగు 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం (హైదరాబాద్ నుండి రిలే, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సుంగళి గానం 6-50 తుడిప్పాడిలి గళి 7-00 వాద్యగోష్ఠి 7-10 నేటికార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తి. వా. 7-30 చిత్తూర్ బి. సుబ్రహ్మణ్యం: వయలిన్ 8-00 మధురగీతం 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు 1-00 మహిళామండలి స్త్రీల కార్యక్రమం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 2-00 తి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు 2-40 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 పి. ఐ. నటేశపిళ్ళై: వాద్యస్వరం 6-05 ప్రాంతీయ శ్రేయిదళి 6-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-00 శ్రేయిది విళక్కం వారా సమీక్ష (తమిళం) 7-10 తిరుచ్చి బలే 7.15 తి. వా. 7-50 కాళిదాసర్ కండ నగరం ప్రసంగం 7-40 పాడిపయుగువోం 7-50 కొప్పుకట్టి చిత్రం సీరియల్ రూపకం (తమిళము) 8-10 గీతమంజరి 8-30 న్యూఢిల్లీ రిలే 8-40 ఆంగ్ల ప్రసంగం 9-00 పి. ఎస్. పళోజిని 9-30 సమకాలీన సాహిత్య కార్యక్రమం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాసు ఎ బలే, 7-15 సంగీతమంజరి, 7-30 ఎ బలే, 8-15 ప్రసార సమాప్తి.

(211.8, 49.80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తిరుచ్చినుండి రిలే) 12-30 ఎ బలే, 1-10 కదంబం, 1-40 గీతమంజరి, 2-00 మధుసంగీతం, 2-10 ఎ బలే, 2-40 ప్రసార సమాప్తి.

(211.8 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం, 6-05 ఎ బలే, 6-15 వాతావరణ సూచన వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6-25 కార్యక్రమ వివరణ (తమిళం) 6-30 [illegible] పతి త్యాగరాజన్, 7-15 వేణువు [illegible] సెట్: నిలయవిద్వాంసులు, 7-45 [illegible] శాన్, పల్లవి-కె. పి. శివకుమార్ [illegible] వాద్య సంగీతం, 9-00 [illegible] సాహిత్య కార్యక్రమం (తెలుగు) [illegible] ప్రసార సమాప్తి.

కోరుమామిడి (గ్రామమునందలి) బాడవ భూమి అమ్మకము

